ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

శామీర్‌పేట, నవంబర్ 9 : మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ, లక్ష్మాపూర్, మూడుచింతలపల్లి గ్రామాల్లో శనివారం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పర్యటించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. మూడుచింతలపల్లి మండల కేంద్రంలో నిర్మిస్తున్న తాసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించడంతో పాటు జగ్గంగూడలో ఇంటింటి సర్వేను పరిశీలించి ఎన్యూమరేటర్లకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట తాసీల్దార్ వెంకటనర్సింహారెడ్డి, డిప్యూటీ తాసీల్దార్ నాగజ్యోతి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కిట్లు అందజేత

ఘట్‌కేసర్,నవంబర్ 9 : పోచారం మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలలో పారిశుధ్య కార్మికులకు శనివారం మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి గ్లౌజ్‌లు, చీపుర్లు, మాస్కులు అందజేశారు. మేనేజర్ అంజన్‌రెడ్డి, శానిటరీ అధికారి వాణి, సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే పెన్షనర్స్ సమావేశం

నేరేడ్‌మెట్, నవంబర్ 9: రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మల్కాజిగిరి అధ్యక్ష,కార్యదర్శులు గురునాథ్, కె. నారాయణ ఆధ్వర్యంలో సఫిల్‌గూడ రిటైర్డ్ రైల్వే కార్యాలయంలో శనివారం సమావేశం జరిగింది. పెన్షనర్స్ అసోసియేషన్ ఆఫ్ రైల్వేస్ ప్రతినిధి ఏజీకే మూర్తి, జాయింట్ సెక్రటరీ బీకే సింగ్, కోశాధికారి విద్యాసాగర్ తదితరులు హాజరయ్యారు.

ప్రొఫార్మాలను జాగ్రత్తగా నింపాలి

అలియాబాద్ గ్రామంలో సర్వేను పరిశీలిస్తున్న కలక్టర్ గౌతమ్

శామీర్‌పేట, నవంబర్ 9 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎన్యూమరేటర్లు నిర్దేశిత ప్రొఫార్మాల నమోదులో కోడింగ్‌ను అత్యంత జాగ్రత్తగా నింపాలని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు ఆదేశించారు. శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామంలో శనివారం కలెక్టర్ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రొఫార్మాలను ఎలా నింపుతున్నారని కలెక్టర్ ఎన్యూమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. సర్వే ప్రొఫార్మాలతో ప్రత్యేకించి కోడింగ్‌ను సూపర్‌వైజర్లు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. తప్పులు జరగకుండా పూరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మమతాభాయి, ఎంపీవో వినూత్న, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలి : అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

మేడ్చల్ కలెక్టరేట్ : ఎలాంటి తప్పులు, లోపాలు లేకుండా సర్వే నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఎన్యూమరేటర్లకు సూచించారు. సమగ్ర ఇంటింటి సర్వేలో భాగంగా శనివారం దమ్మాయిగూడ మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. కుటుంబ యజమానులు వారి ఆధార్, ఓటర్ కార్డులను చూసి నింపాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ నాగమణి, మేనేజర్ వెంకటేశ్, అధికారులు పాల్గొన్నారు.

ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో..

ఘట్‌కేసర్ : పోచారం మున్సిపాలిటీ ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో సమగ్ర కుటుంబ సర్వేను శనివారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పరిశీలించారు.గ్రామంలో ఇంటింటికి తిరిగి సర్వే చేస్తున్న అధికారులకు పలు సూచనలు చేశారు. అధికారులకు కుటుంబ సభ్యులు సహకరించి వివరాలు అందించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి, కమిషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్ మహేశ్, అధికారులు పాల్గొన్నారు.

సర్వేకు ప్రజలు సహకరించాలి

ఘట్‌కేసర్ రూరల్ : ప్రభుత్వం చేపట్టిన సర్వేలో ప్రతి ఒక్కరూ పేర్లు నమోదు చేసుకోవాలని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ కోరారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీలోని పలు వార్డులలో శనివారం ఆమె పర్యటించి ఇంటింటి సర్వే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కమిషనర్ చంద్రశేఖర్, మేనేజర్ వెంకట్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

మేడ్చల్ కలెక్టరేట్ : సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ఎన్యూమరేటర్లకు సూచించారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు భాగ్యనగర్‌కాలనీలో నిర్వహిస్తున్న సర్వేను శనివారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్, కమిషనర్ భాస్కర్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ చంద్రకళ, మేనేజర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు,అధికారులు పాల్గొన్నారు.

- ఎన్యూమరేటర్లకు కలెక్టర్ గౌతమ్ ఆదేశం
- అలియాబాద్‌లో సర్వే పరిశీలన



దమ్మాయిగూడ మున్సిపాలిటీలో సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో..

జవహర్‌నగర్ : కార్పొరేషన్‌లో సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు తీసుకుంటున్నారు. అంబేద్కర్‌నగర్‌లో ఇప్పటికే ఇంటికి స్టిక్కర్లు అంటించిన ఇండ్లకు వెళ్లి కుటుంబసభ్యుల వివరాలు అడిగి నమోదు చేస్తున్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సత్యనారాయణ, ఎన్యుమరేటర్ తదితరలు పాల్గొన్నారు.

సర్వేలో పాల్గొన్న ఉప్పల్ డీసీ

రామంతాపూర్ : డివిజన్‌లోని పలు కాలనీల్లో శనివారం అధికారులు కులగణన సర్వే నిర్వహించారు. సర్వేలో ఉప్పల్ డీసీ అంజనేయులు, కార్పొరేటర్ బండారు శ్రీవాణి, అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతులు

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బాలకృష్ణానగర్ వాసులు

రామంతాపూర్,నవంబర్ 9 : రామంతాపూర్ డివిజన్ బాలకృష్ణానగర్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కాలనీవాసులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి శనివారం వినతిపత్రం అందజే శారు. డ్రైనేజీ లేక కాలనీలో మురుగు నీరు, వర్షపునీరు రోడ్లపై పారుతున్నదని, దాంతో దుర్వాసన వెదజల్లుతుందన్నారు. స్పందించిన ఎమ్మెల్యే జలమండలి అధికారులతో మాట్లాడుతానని, కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ వాసులు విజయేందర్‌రెడ్డి, స్వామి, నర్సింహారెడ్డి, రమేశ్ తదితరులున్నారు.

గ్రామకంఠం స్థలాలపై వినతి

కాప్రా : కాప్రాలోని గ్రామకంఠం స్థలాలను స్థానిక ప్రయోజనాల కోసం, ఆలయాల నిర్వహణకు వాడుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఓల్డ్ కాప్రావాసులు శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కాప్రా ఆంజనేయస్వామి ఆలయం ఎదుట ఉన్న స్థలాన్ని కొందరు కాజేసేందుకు యత్నిస్తున్నారని, తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాప్రా గ్రామ అభివృద్ధి సంఘం ప్రతినిధులు కొప్పులకుమార్, కృష్ణా గౌడ్, నవీన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

'పవర్ బీఐ'తో బహుళ ప్రయోజనాలు

మేడ్చల్, నవంబర్ 9: పవర్ బీఐ సాంకేతిక పరిజ్ఞానంతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని విప్రో టెక్నికల్ లీడ్ ప్రవీణ్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజులుగా పవర్ బీఐపై ప్రొవోక్ ఐటీ సొల్యూషన్స్ సహకారంతో నిర్వహిస్తున్న వర్క్‌షాప్ శనివారం ముగిసింది. వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు పవర్ బీఐపై పట్టు సాధిస్తే భవిష్యత్‌లో అనేక ప్రయోజనాలు పొందవచ్చన్నారు. డేటా విజువలైజేషన్, రిపోర్టింగ్, డేటా ఇంటిగ్రేషన్, ఆర్థిక విశ్లేషణ, మార్కెటింగ్ తదితర అంశాలకు పవర్ బీఐ ఉపయోగపడుతుందన్నారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. డాష్‌బోర్డును రూపొందించి ప్రదర్శించారు. కళాశాల చైర్మన్ నర్సింహారెడ్డి, కార్యదర్శి త్రిశూల్‌రెడ్డి,కోశాధికారి త్రిలోక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లోకనాథం, మోహన్‌బాబు, సౌమ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

ఒప్పందం చేసుకున్న వాద్వాని సంస్థ, మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రతినిధులు

మేడ్చల్, నవంబరు 9: నేటి యువత వ్యాపారవేత్తలుగా ఎదగాలని వాద్వాని ఫౌండేషన్ సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ అమిత్ సింగ్ అన్నారు. జాతీయ పారిశ్రామికవేత్తల దినోత్సవం సందర్భంగా శనివారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో వ్యవస్థాపక నైపుణ్యాలపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. యువత వినూత్న ఆలోచనలతో ముందుకు వస్తే తగిన ప్రోత్సాహాన్ని అందించేందుకు తమ సంస్థ సిద్ధంగా ఉందన్నారు. ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఎదిగే క్రమంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతాయని, చక్కటి ప్రణాళిక, ఓర్పు, నేర్పుతో వాటిని ఎదుర్కోవాలని విద్యార్థులకు సూచించారు. పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన అవసరమైన నైపుణ్యాలపై ఆయ న శిక్షణనిచ్చారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలత వాద్వాని ఫౌండేషన్‌తో ఎంవోయూ చేశారు. విద్యార్థులు భవిష్యత్ వ్యాపార వేత్తలుగా ఎదిగి, ఉద్యోగాలు, సంపదను సృష్టించే అవకాశం ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. కోఆర్డినేటర్‌లు డాక్టర్ గంగా దినేశ్‌కుమార్, అబ్దుల్ రహీం, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

68వ రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు ప్రారంభం

తూంకుంట శ్రీ విజ్ఞానభారతి హైస్కూల్‌లో చెస్ పోటీలను ప్రారంభిస్తున్న డీఈవో విజయకుమారి, ఎంఈవో వసంతకుమారి

శామీర్‌పేట, నవంబర్ 9 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా విద్యాధికారి విజయకుమారి అన్నారు. తూంకుంట మున్సిపాలిటీలోని శ్రీ విజ్ఞాన భారతి హైస్కూల్‌లో శనివారం 68వ రాష్ట్ర స్థాయి చెస్ కాంపిటీషన్ పోటీలను డీఈఓ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలతో పాటు క్రీడల్లోనూ ఉత్తమ ప్రతిభను కనబరచాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో వసంతకుమారి, ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షుడు గోనే హనుమంత్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కిష్టయ్య, ఫిజికల్ డైరెక్టర్ సత్తిరెడ్డి, అరుణజ్యోతి, కవిత, మధుసూదన్‌రెడ్డి, మురళీకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ జంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వంశీగౌడ్, ప్రధానోపాధ్యాయురాలు సంగీత, పీఈటీ ప్రశాంత్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒగ్గు కళాకారుడు చుక్క సత్తయ్య వర్ధంతి

ఉప్పల్, నవంబర్ 9 : ఒగ్గు కథ కళాకారుడు చుక్క సత్తయ్య వర్ధంతిని ఉప్పల్‌లో శనివారం కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సత్తయ్య చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కురుమ సభ్యులు, సలహాదారులు జన్ని రఘు, గొరిగె మల్లేశ్ కురుమ, ఐలయ్య, పెద్ద మల్లేశ్, నరసింహ, వెంకటేశ్, కృష్ణ, హనుమంతు, బాల మహేశ్, శ్రీనివాస్, క్రిష్ణయ్య, పర్వతాలు పాల్గొన్నారు.

భవిష్యత్ అంతా.. నానో మైక్రో ఫ్యాబ్రికేషన్ ఇంజినీరింగ్‌దే!

జవహర్‌నగర్, నవంబర్ 9: ఆధునిక యుగంలో భవిష్యత్ అంతా నానో మైక్రో ఫ్యాబ్రికేషన్ ఇంజినీరింగ్‌దేనని, యువ పరిశోధకులు కొత్తరకం ఫ్లూయిడ్స్‌ను కనిపెట్టి భవిష్యత్ తరాలకు అందించాలని బిట్స్ పిలానీ ప్రొఫెసర్ సంకేత్ గోయల్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని బిట్స్ పిలానీ క్యాంపస్‌లో యువ శాస్త్రవేత్తలకు కాన్క్లేవ్ అడ్వాన్స్‌డ్ నానో మైక్రో ఫ్యాబ్రికేషన్‌పై రెండు రోజుల పాటు డీఎస్‌టీ–ఫస్ట్ సంస్థ శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. వివిధ యూనివర్సిటీల నుంచి పరిశోధక విద్యార్థులు హాజరయ్యారు. పలువురు ప్రొఫెసర్లు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బిట్స్ పిలానీ సిబ్బంది, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది..

కీసరలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రకళ

కీసర, నవంబర్ 9; రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రకళ తెలిపారు. కీసరలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివా రం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ. 2,320, సాధారణ రకానికి రూ.2300 ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. సన్న రకానికి అదనంగా బోనస్ రూ.500 చెల్లిస్తుందన్నారు. రైతులు ధాన్యంలో తాలు, చెత్త లేకుండా చూసుకోవాలని, తేమ శాతం 17 ఉండేలా చూసు కోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాధవీలత, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాండ్ పేరేంట్స్ డే

ఉప్పల్, నవంబర్ 9 : నాచారంలోని అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్, బచ్‌పన్ ప్లే స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్ డేను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సురాన ఇండస్ట్రీస్ డైరెక్టర్ విజయ సురాన హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ర్యాంప్‌వాక్ చేపట్టారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిలుక శివ్‌కుమార్, కరస్పాండెంట్ చిలుక కల్పన, ప్రధానోపాధ్యాయులు నిషాత్ అంజుమ్, గ్రాండ్ పేరెంట్స్ పాల్గొన్నారు.

వరద ముంపు తలెత్తకుండా చర్యలు : కార్పొరేటర్

మల్కాజిగిరి, నవంబర్ 9: వరద ముంపు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఈస్ట్ ఆనంద్‌బాగ్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ అధికారులకు సూచించారు. శనివారం సత్తి రెడ్డినగర్‌లో బాక్స్ డ్రైన్ నిర్మాణపనులను జోనల్ కమిషనర్ రవికిరణ్‌తో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో డీసీ రాజు, ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, సత్యనారాయణ, సంపత్‌రావు, నాగేశ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

బాధితురాలికి చెక్కును అందజేస్తున్న తూంకుంట మున్సిపల్ వైర్మన్ రాజేశ్వర్‌రావు

లబ్ధిదారులకు ఎల్‌ఓసీ పత్రాలు అందజేస్తున్న మందమూల పరమేశ్వర్‌రెడ్డి

శామీర్‌పేట, నవంబర్ 9 : ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని తూంకుంట మున్సిపల్ వైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు అన్నారు. తూంకుంట మున్సిపాలిటీలోని 9వ వార్డుకు చెందిన సరస్వతికి సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.20 వేలు, రాజుగౌడ్‌కు రూ. 48 వేలు మంజూరయ్యాయి. చైర్మన్ శనివారం వారికి చెక్కులను అందజేసి మాట్లాడారు.

ఎల్‌ఓసీ పత్రాలు అందజేత

రామంతాపూర్ : సీఎం రిలీఫ్ పండ్ పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందమూల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం రామంతాపూర్, ఉప్పల్‌కు చెందిన షామిలికి రూ. 60 వేలు,ఎం శ్రీనివాసులుకు రూ. 55వేలు,రియాజ్ఞుద్దీన్‌కు రూ. 60వేలు, షాహిం హమీద్ రూ. 60 వేలు, భారతికి రూ. 60 వేలు,అనూషకు రూ.60 వేలు, రామచంద్రారెడ్డికి రూ. 60 వేలు, మల్లేశ్‌కు రూ. 60 వేలు, శృతికి రూ. 60వేల చొప్పున సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన ఎల్‌ఓసీ పత్రాలను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల అరోగ్యం పట్ల ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుందన్నారు. నాయకులు ఆగంరెడ్డి, శ్రీకాంత్‌యాదవ్,శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మహేశ్, అస్లామ్, మధు, రాజేందర్‌రెడ్డి, కిరణ్, వాహెద్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

మేడ్చల్, నవంబరు 9 : రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లా గుమ్మడిదల మండలం వీరారెడ్డిపల్లికి చెందిన తీగల లక్ష్మి(51) భర్తతో కలిసి ద్విచక్రవాహనంపై మేడ్చల్ మండలం రావల్‌కోల్ గ్రామంలో ఉన్న బంధువుల ఇంటికి శనివారం ఉదయం వచ్చారు. తిరిగి వెళ్తుండగా రేకులబావి ప్రాంతంలో 44వ నెంబరు జాతీయ రహదారిపై వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లక్ష్మికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె భర్తకు సైతం తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఘట్‌కేసర్, నవంబర్ 9 : దవాఖానలో చికిత్స పొందుతూ గుర్తు తెలియన వ్యక్తి మృతి చెందిన సంఘటన పోచారం పోలీస్‌స్టేషన్‌లో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోచారం ఎమరాల్డ్ పార్కు సమీపంలో సుమారు 50 ఏండ్ల వయస్సు గల వ్యక్తికి ఫిట్స్ రావడంతో స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది చికిత్స చేస్తున్నారు. మొబైల్ సిబ్బంది గమనించి అతడిని ఘట్‌కేసర్ ప్రభుత్వ దవాఖానకు, అట్నుంచి గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మరణించాడు. పోచారం పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత

మేడిపల్లి శ్రీచైతన్య పాఠశాలలో శనివారం జరిగిన నాసా కార్యక్రమంలో పలువురు విద్యార్థులకు ఐఐసీటీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రాజిరెడ్డి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా నాసా యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల నారాయణగూడ జోన్ ఏజీఎం మొఘల్ నూర్ మహమ్మద్ అలీ, పాఠశాల ప్రిన్సిపాల్ దయాకర్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ మాలతి, డీన్ మధుకర్‌రెడ్డి, ఇన్‌చార్జి వెంకన్న, నాసా ఇన్‌చార్జి సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

కీసరగుట్టకు భారీగా భక్తులు

- ఘనంగా కార్తిక పూజలు

క్యూలైన్లలో వస్తున్న భక్తులు, శివలింగాలకు పూజలు చేస్తున్న మహిళలు

కీసర, నవంబర్ 9; కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయం శనివారం భక్తులతో కిక్కిరిసింది. కార్తిక పూజల్లో భాగంగా శనివారం వివిధ ప్రాంతాల నుంచి కీసరగుట్టకు భారీ ఎత్తున భక్తులు తరలివచ్చా రు. వేదపండితులు గర్భాలయంలో మూలవిరాట్‌కి తేనె, ఆవుపాలు, పంచామృతంతో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. క్యూలైన్ల నుంచి వెళ్లి స్వామివారిని దర్శించుకున్న భక్తులు నేరుగా కాశీ విశ్వేశ్వరాలయం, శ్రీలక్ష్మీనర్సింహస్వామి, నాగదేవతలను దర్శించుకున్నారు. మహిళలు పెద్ద ఎత్తున కార్తికదీపాలను వెలిగించారు.

శివలింగాలకు పూజలు

కీసరగుట్టలోని శివలింగాలకు భక్తులు పాలు, తేనె, నెయ్యిలతో అభిషేకాలను నిర్వహించారు. ఆంజనేయస్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ, ఈఓ తెలిపారు.

చీర్యాల్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో సత్యనారాయణ వ్రతాలు

కీసర మండలం చీర్యాల్‌లోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో సత్యనారాయణ వ్రతాలను శనివారం వేడుకగా నిర్వహించారు. వ్రత సామగ్రిని ఆలయం వారే సమకూర్చడంతో భక్తులు భారీ ఎత్తున ఆలయానికి తరలివచ్చారు. ఆలయంలో స్వామివారికి స్వర్ణ పుష్పాలతో ప్రత్యేక పూజలు చేశారు.

స్వామివారి సేవలో కీసర ఆర్డీవో

చీర్యాల్ లక్ష్మీనర్సింహస్వామివారిని కీసర ఆర్డీవో సైదులు దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్ ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆర్డీవో గర్భాలయంలో స్వామివారికి పూజలు చేశారు.

రామంతాపూర్‌లో సామూహిక సత్యవ్రతాలు

రామంతాపూర్,నవంబర్ 9 : రామంతాపూర్ సత్యనారాయణ స్వామి ఆలయంలో శనివారం కార్తిక మాసం పురస్కరించుకొని సామూహిక సత్యవ్రతాలు నిర్వహించారు. ఆలయ అధికారులు దేవాలయ ప్రాంగణం లోవిశాలమైన మండపాలు ఏర్పాటు చేశారు. భక్తులకు కోసం అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ ధర్మకర్త కోట్ల నర్సింహారెడ్డి, ఆలయ ఈఓ తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామి కల్యాణం

కాప్రా, నవంబర్ 9 : కాప్రాలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో శ్రవణా నక్షత్రంను పురస్కరించుకొని స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కాప్రాలో టీడీపీ సభ్యత్వ నమోదు

కాప్రా, నవంబర్ 9 : నేతాజీనగర్ చౌరస్తాలో శనివారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. గత మూడు రోజులుగా సభ్యత్వ నమోదు కొనసాగుతన్నదని ఆ పార్టీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శివానంద్, శివశంకర్, హరి, చైతన్య, దినేశ్, నరేశ్, సంతోష్, కార్తిక్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రీ రిపబ్లిక్ డే పరేడ్‌కు డిగ్రీ విద్యార్థిని ఎంపిక

నేరేడ్‌మెట్, నవంబర్ 9: మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్‌సీ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎంఆర్ కల్యాణి మహారాష్ట్రలోని జలగాంలో జరిగే ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ వెస్ట్ జోన్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం తరుపున ఎంపికైంది. జలగాంలో ఈనెల 12 నుంచి 21 వరకు శిక్షణ ఉంటుందని శిక్షణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జనవరి 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశం ఉంటుదని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ తెలిపారు. కళ్యాణిని ప్రిన్సిపాల్‌తోపాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జీఎన్ జగన్, ప్రదీప్, హరిత అభినందించారు.

బీజేపీ సభ్యత్వ నమోదులో మేడ్చల్ జిల్లా టాప్

సమావేశంలో మాట్లాడుతున్న మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, పాల్గొన్న బీజేపీ నాయకులు

కీసర, నవంబర్ 9; బీజేపీ సభ్యత్వ నమోదులో మేడ్చల్ జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిల